క్లుప్తంగా

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలికకు పింఛన్ పంపిణీ



నెహ్రూనగర్: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న 15వ వార్డుకు చెందిన ప్రవల్లిక అనే బాలికకు రూ. 10వేల పింఛన్‌ను వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా సోమవారం స్థానిక కార్పొరేటర్ అజయ్‌తో కలసి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాంబాబు, నరసింహారావు, చెంచయ్య, హనుమంతరావు, అంజిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఉచితంగా కుట్టు మిషన్లు, తోపుడు బండ్లకు సంప్రదించండి

గుంటూరు మెడికల్: గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిరు వ్యాపారం చేసుకోవడానికి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు అందిస్తామని ట్రస్టు నిర్వాహకుడు పఠాన్ అల్లాబక్షు తెలిపారు. గుంటూరు నగరంలోని నిరుపేదలు, మహిళలు అవకాశం వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 8143222456, 9397602553 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఇన్నర్‌రింగ్ రోడ్డు గేటు వద్ద కొనసాగుతున్న మరమ్మతులు

5 వరకు గేటు మూత



పెదకాకాని: ఇన్నర్‌రింగ్ రోడ్డుపై రాకపోకలు కొనసాగించే మార్గంలో గడ్డిపాడు సమీపంలో ఉన్న రైల్వేగేటు వద్ద ట్రాక్, రోడ్డు మరమ్మతులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మించినప్పటి నుంచి విజయవాడ వైపు నుండి వచ్చే వాహనాలు గుంటూరు నగరంలోకి వెళ్లకుండానే గోరంట్ల వద్ద అమరావతి రోడ్డుపైకి చేరుతున్నాయి. అలానే నగరంలోకి వెళ్లే వాహనదారులకు సౌలభ్యంగా మారడంతో రాకపోకలు బాగా పెరిగాయి. రైల్వే గేటు వద్ద , గేటుకు రెండు వైపులా రోడ్డు దెబ్బతిని వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. గేటు వద్ద మరమ్మతులు చేసేందుకు ఈనెల ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు గేటు మూత వేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వారి పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా పోలీసులు ఆ రోడ్డుకు వాహనాలు వెళ్లకుండా బారికేడ్లు అడ్డుగా ఏర్పాటు చేశారు.

నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

పట్నంబజారు: గుంటూరు నగరంలో పలు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. గుంటూరు నగరం నుంచి ఆటోనగర్ మీదుగా విజయవాడ వెళ్లే వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీ వరకు గడ్డిపాడు రైల్వేగేటు మూసివేసిన క్రమంలో పలకలూరు వైపు నుంచి వచ్చే వాహనాలు గడ్డిపాడు వైపు రాకుండా గుజ్జనగుండ్ల నుంచి పట్టాభిపురం ఫ్లెఓవర్, కలెక్టరేట్, నల్లచెరువు మీదుగా లేదా మరో మార్గం చుట్టుగుంట, వీబీపీ రోడ్డు ద్వారా విజయవాడ వైపునకు వెళ్లాలని సూచించారు. వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

రెండు రోజులు శలపాడు రైల్వే గేటు మూసివేత

చేబ్రోలు: రైల్వే ట్రాక్ మరమ్మతుల నిమిత్తం 3,4 తేదీల్లో సంగం జాగర్లమూడి, శలపాడు లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 235ను మూసివేయనున్నట్లు ఆ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాకపోకలు సాగించేవారు ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా గమ్యస్థానాలకు వెళ్లాలని సూచించారు.

చేతిరాత నైపుణ్యంపై ఉపాధ్యాయులకు శిక్షణ



గుంటూరు ఎడ్యుకేషన్: చేతిరాతను అందంగా తీర్చిదిద్దుకునే నైపుణ్యంపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహనరావు నేతృత్వంలోని క్యాలీగ్రఫీ శిక్షకులు సోమవారం బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య డిగ్రీ కళాశాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న 35 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. బొల్లంకొండ ఎంఈవో బి. రాజకుమారి సైతం పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బోసుబాబు, క్యాలీగ్రఫీ ఫ్యామిలీ మెంబర్లు నాగమణి, షాజీర్, నాగలక్ష్మి, బురాన్, ప్రసాద్ పాల్గొన్నారు.

జాతిపిత జననం జగతికే ఆదర్శం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు

పాత గుంటూరు/ లక్ష్మీపురం/గుంటూరు ఎడ్యుకేషన్ / నెహ్రూనగర్/ గుంటూరు మెడికల్ : బ్రిటిష్ బానిసత్వం నుంచి స్వాతంత్య్రం సాధించడంలో ముఖ్య భూమిక పోషించిన జాతిపిత మహాత్మాగాంధీ జననం జగతికే ఆదర్శమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. బ్రాడీపేట రెండో లైనులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సోమవారం అమరావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గాంధీ సిద్ధాంతాలు–నేటి ఆవశ్యకత 'గాంధీ–సనాతనం – ఆధునికం' అంశంపై తెలుగునాట గాంధీబాట చర్చా కార్యక్రమం నిర్వహించారు. సభకు ఏఎన్‌యూ విశ్రాంత ఆచార్యులు ఏ. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మాణిక్యవరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. రచయిత కల్లూరి భాస్కరం, ప్రముఖ రచయిత రాణీ శివశంకర్‌శర్మ సనాతన ధర్మంపై మహాత్మా గాంధీజీ అభిప్రాయాల్ని వివరించారు. కార్యక్రమంలో రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

గుంటూరు రైల్వే స్టేషన్‌లో..

గుంటూరు రైల్వే స్టేషన్ తూర్పు వైపు మహాత్మా గాంధీ జయంతి వేడుకలతో పాటు స్వచ్ఛతా పక్వాడ్, సేవా దివాస్ కార్యక్రమాన్ని సోమవారం డీఆర్ఎం ఎం.రామకృష్ణ, ఏడీఆర్ఎం శ్రీనివాస్ సిబ్బంది, సంబంధిత అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ గాంధీజీ కలల్ని నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం శ్రీనివాస్, సైమాన్, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో...

జిన్నా టవర్ సెంటర్లోని ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. చాంబర్ అధ్యక్షుడు ఆతుకూరి అంజనేయులు, గౌరవ కార్యదర్శి అన్నా పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు తూనుగుంట్ల నాగేశ్వరరావు, ఆతుకూరి నగేష్ కుమార్, గౌరవ కార్యదర్శులు గొల్లపూడి కాశీ వెంకట రాంబాబు, షరాబు కృష్ణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో...

అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. ఇద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు, విద్యావేత్త ఈ.చంద్రయ్య, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అవోపా కార్యాలయంలో ...

అరండల్‌పేటలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు జాతి నాయకుల చిత్రపటాలకు అవోపా జిల్లా అధ్యక్షుడు కేవీ బ్రహ్మం, కార్యదర్శి రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, నాయకులు సాయి రమేష్, గోపాలరావు, సాంబశివరావు, వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతిపిత అడుగుజాడలే ప్రగతి బాటలు

నేటి సమాజానికి జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడలే ప్రగతికి బాటలు అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం డాక్టర్ మైలవరపు లలిత కుమారి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి సాంఘిక పరిస్థితుల్ని నూతలపాటి తిరుపతయ్య వివరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్టీయూ భవన్‌లో వేడుకలు

కంకరగుటంలోని ఎస్టీయూ భవన్‌లో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాపూజీ సత్యం, అహింసలను ఆయుధంగా చేసుకుని స్వాతంత్య్రాన్ని సాధించారని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా లాల్ బహదూర్‌శాస్త్రి అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సంఘ గుంటూరు ప్రాంతీయ కార్యదర్శి కె. అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎంపీ సుబ్బారావు, డీఏ జోసఫ్, నాయకులు పి. శ్రీనివాసరావు, కేవీ రమణ, వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● బ్రాడీపేటలోని ఆర్‌యూపీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి సంఘ నాయకులు పి. సాంబయ్య, ఎన్. భాస్కరరావు, బి. బసవ లింగయ్య, కె. సతీష్‌బాబు, కె.సాయిబాబు నివాళులర్పించారు.

గాంధీ కలలను సాకారం చేసిన సీఎం

నెహ్రూనగర్: గాంధీ కన్న కలలను సాకారం చేసిన గొప్ప నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీఆర్ఆర్ కిశోర్ పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పడి నేటికి నాలుగేళ్లు అయిన సందర్భంగా సీఎం వై.ఎస్. జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు మహాత్మాగాంధీ జయంతి వేడుకల్ని శారదాకాలనీలోని 148వ సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రీజనల్ కో– ఆర్డినేటర్ తోట మహేష్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు తాడిబోయిన రాజేష్, ప్రధాన కార్యదర్శి అనిల్ రాథోడ్, మహిళ అధ్యక్షురాలు గోలి ధనలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ జాన్‌బెన్‌హర్, కమలహాసన్, హరికృష్ణ, శిరిష, విజయలక్ష్మి, నగర ప్రధాన కార్యదర్శి బుల్లయ్య, అనిల్‌కుమార్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో....

బీజేపీ స్వచ్ఛభారత్ అభియాన్ రాష్ట్ర కో–కన్వీనర్ ఈదర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినం నుంచి మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు సేవా పక్షం పేరుతో 15 రోజులుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం హిందూ కాలేజ్ ఐలాండ్ సెంటర్ వద్ద మహిళా ఉపాధ్యక్షురాలు కోలా రేణుకాదేవి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. నగరంలోని భారత్ ఖాదీ బండారులో ఖాదీ వస్త్రాల కొనుగోలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ కపిలవాయి బదరీనారాయణ, నేతలు పాల్గొన్నారు.

సత్యం, అహింసతో స్వాతంత్రం సాధించిన జాతిపిత

సత్యం, అహింసతో స్వాతంత్రం సాధించిన జాతిపిత అడుగు జాడల్లో నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ పేర్కొన్నారు. సోమవారం అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు కె. చిన్నపరెడ్డి, ఎన్. నాగిరెడ్డి, ఐవీ దుర్గారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు టి. విజయ్‌కృష్ణ, ఏ. తిమ్మరాజు, సింగు నరసింహారావు, డి. బాబు పాల్గొన్నారు.

కన్న స్కూల్లో వేడుకలు

రైలుపేటలోని కన్న ఇంగ్లిష్ మీడియం స్కూల్లో సోమవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కన్న మాస్టారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పాటుపడుతున్న సీఎం జగన్

పట్నంబజారు: జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా చెప్పారు. బాపూజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకుని బ్రహ్మనందరెడ్డి స్టేడియం సమీపంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాపునాడు జిల్లా కార్యాలయంలో వేడుకలు

అమరావతి రోడ్డులోని భారత్ పేట మూడోలైన్‌లోని కాపునాడు జిల్లా కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాపునాడు పార్లమెంటరీ అధ్యక్షుడు మిరియాల గోపీకుమార్, ప్రధాన కార్యదర్శి రాగం సదాశివరావు, దళవాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మిరియాల ప్రసాదరావు, నాయకులు పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.



శాస్త్రి, గాంధీ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, నూరిఫాతిమా తదితరులు



మహాత్మాగాంధీ జయంతిలో పాల్గొన్న చాంబర్ సభ్యులు



జిల్లా గ్రంథాలయ సంస్థలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న దేవానంద్



మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో నాగరాజ్యలక్ష్మి, లలితకుమారి తదితరులు

గ్రామ స్వరాజ్యం సాకారం చేసిన జగన్



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

నగరంపాలెం: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య ఆశయాన్ని ఆచరణలో అమలు చేసిన సీఎం వై.ఎస్.జగన్‌అని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో సోమవారం హెల్దీ–వెల్దీ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్సీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాపారవేత్త గోపవరపు శివ బహూకరించిన వాటర్ కూలర్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, వైద్యులు సాయిచైతన్య, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), నాయకులు మోతుకూరి వెంకటరత్నం, షేక్ లాల్‌వజీర్, మాజేటి రాము, కొత్తమాసు శ్రీనివాసరావు, కోట నరేంద్ర, కె.వి.మారుతి, నగేష్, సింగ్ నరసింహారావుచౌదరి, చందోలు శివ, కాశీరావు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వేడుకలు



కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కమిషనర్ కీర్తి, ఎమ్మెల్యే ముస్తఫా తదితరులు

నెహ్రూనగర్: మహాత్మా గాంధీ అహింసనే ఆయుధంగా చేసుకొని భారత దేశానికి స్వాతంత్య్రం సాధించారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలియజేశారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని గాంధీ విగ్రహం వద్ద, హిమని సెంటర్ వద్ద గల గాంధీ విగ్రహానికి కమిషనర్ కీర్తి చేకూరి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా, కార్పొరేటర్లు, అధికారులతో కలసి మేయర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ గుంటూరు సాధనలో తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజిల, డెప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



అవగాహన సంస్థ కార్యాలయంలో ....



అవోపా కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న సంస్థ ప్రతినిధులు



బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించిన గోపీకుమార్ తదితరులు



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నేతలు



గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రైల్వే డీఆర్ఎం ఎం.రామకృష్ణ



కన్న స్కూల్లో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు



ఎస్టీయూ భవన్‌లో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

గురుకుల ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత

ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు



ఉపాధ్యాయుడు పాపారావును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఏర్పాటైన గురుకుల విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న గురువులు మరింత సామాజిక బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. సోమవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సమావేశ మందిరంలో వీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ విద్యాసంస్థల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల్ని సత్కరించారు. సభాధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుకూలంగా పాఠ్యాంశాలతో పాటు కంప్యూటర్, ఆంగ్ల మాధ్యమం, నైపుణ్యాలు, కరెంట్ అఫైర్స్ తప్పనిసరి బోధనాంశాలుగా ఉండేలా చూడాలని సూచించారు. గురుకుల విద్యాలయాల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత రంగాలకు ఎదిగారని తెలిపారు. రామకృష్ణారావు, కాంతీలాల్ దండే, ఢిల్లీ రావు, ప్రస్తుత గుంటూరు జాయింట్ కలెక్టర్ రాజకుమారి వంటివారు ఉన్నతంగా రాణించడం గురుకుల విద్యాసంస్థలకు గర్వకారణంగా భావించాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల్ని గుర్తించి సత్కరిస్తున్న వీఎస్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అభినందించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి ఆర్.నరసింహారావు, మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ ఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి ఏ. కృష్ణమోహన్, ఏపీ ఆర్ఈఐఎస్సీ జి.వెంకటరమణ, గురుకులాల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.మధుసూదన్ రావు, మాజీ అధ్యక్షుడు రవిచందర్, బీసీఆర్ఈఐటీఏ రామ్మోహన్‌రావు, డాక్టర్ పీవీ మల్లేశ్వర్, రాపోలు జగన్, డి.గోవిందరెడ్డి పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

పట్నంబజారు: నిబంధనలకు విరుద్ధంగా గాంధీ జయంతి రోజు మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పలు స్టేషన్ల పరిధిలో అరెస్టు చేశారు. నల్లచెరువు ప్రాంతానికి చెందిన చింతలపూడి సుబ్బారెడ్డి కమ్మ శేషయ్య గ్రౌండ్స్ వద్ద మద్యం విక్రయిస్తున్న సమయంలో లాలాపేట పోలీసులు అదుపులోకి తీసుకుని 38 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మద్యం విక్రయిస్తున్న బండి శ్రీనును అదుపులోకి తీసుకుని 18 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులు, యువత రక్తదానం



శిబిరంలో లాలుపురం రాము, కార్పొరేటర్ ఆచారి, చైతన్య తదితరులు

పట్నంబజారు: శాసనమండలి సభ్యుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం బ్రాడీపేటలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, స్థానికులు, అప్పిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మోతుకూరి వెంకటరత్నం, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, విద్యార్థి విభాగం రీజనల్ కో–ఆర్డినేటర్ విశాల్, జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు పాల్గొన్నారు.

● గుంటూరు మహిళా విభాగం నగర అధ్యక్షురాలు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గనిక ఝాన్సీ ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం వద్ద అల్పాహార వితరణ చేశారు. కార్యక్రమంలో అన్నదాన సత్రం చైర్మన్ పోకల వసంత్, ఆర్ అండ్ బీ డైరెక్టర్ పిల్లి మేరి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

గుంటూరు ఎడ్యుకేషన్: ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాల్ని పురస్కరించుకుని విద్యార్థులకు మేయర్ కావటి మనోహర్ నాయుడు నోటు పుస్తకాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ షేక్ సజీల, మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డీసీఈబీ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.